సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 15, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.రాములునాయక్



*నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లా పోలీస్ కార్యాలయం నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా సంగారెడ్డిలో పని చేస్తూ నల్లగొండ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీని జిల్లా పోలీస్ అధికారులు స్వాగతం పలికారు.





చెరువుగట్టు నాగరోత్సవంను ప్రారంభం చేస్తున్న నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేషం, ఆలయ అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో గుట్టుచప్పుడు కాకుండా విచారణ

- ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సస్పెండ్ పైన ?
- విద్యార్థి భార్గవి మృతి పైన అరుణ ?
- స్కూల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ
- గురుకుల పాఠశాలను సందర్శించిన ఎన్ఎచ్ఆర్సి సభ్యులు
- విచారణ వెల్లడించలేమన్న పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్



కొండమల్లేపల్లి, మేజర్న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం మానవ హక్కుల కమిషన్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గుట్టుచప్పుడు కాకుండా విచారణ జరిపారు. పాఠశాలను మానవ హక్కుల కమిషన్ సభ్యులు సందర్శిస్తున్నారు అని తెలుసుకున్న మండల విలేకరులు పాఠశాల వద్దకు వెళ్లినప్పటికీ గేటు తీయకుండా ఇతరులకు లోపలికి ఎవరికీ అనుమతి గుండా విచారణ జరిపారు. పాఠశాలలో ఇటీవల తొమ్మిదోవ తరగతి విద్యార్థిని ఆకస్మికంగా మృతి చెందడంతో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మిని సస్పెండ్ చేయడం చకచక నడిచిపోయాయి. అనంతరం పాఠశాలకు ఇన్చార్జి ప్రిన్సిపల్గా రమణమ్మ చార్జ్ ఇవ్వడం జరిగింది. కానీ నిన్న పాఠశాలను మానవ హక్కుల కమిషన్ సభ్యులు ఆకస్మికంగా పనికి చేసి, పాఠశాలలో ఉన్న అన్ని గదులను, హాస్టల్, ప్రిన్సిపాల్ను, విద్యార్థులను వేరువేరుగా విచారణ జరిపినట్లు సమాచారం ఉన్నప్పటికీ పాఠ శాల లోపలికి విలేఖర్లకు అనుమతించకపోవడం కాకుండా అక్కడ జరిగిన విచారణ, విషయాలను బయటికి వెల్లడించకుండా మానవ హక్కుల కమిష న్ సభ్యులతో పాటు ఉన్న అధికారులకు కూడా హుకుం జారీ చేయడంతో ఏ ఒక్క అధికారిని కూడా అట్టి విషయాలను బయటికి వెల్లిడించకపో వడంతో అనుమానాలు మరింత పెరిగి పోయాయి. పాఠశాలలో జరిగిన విచారణపై ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమణమ్మను వివరణ కోరగా మాకు ఏమి తెలియదు అంటూ, పాఠశాలను ఎవరు సందర్శించారు వారి పేరు కూడా నాకు తెలియదు అంటూ, వారి వెంట మాత్రం దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తహసిల్దార్ దివ్య రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ గౌడ్, ఎస్ఐ రామ్మూర్తి ఉన్నారని వివరాలు మాత్రం బయటికి చెప్పలేము అంటూ దాటవేశారు. వార్త కూడా రాయవలసిన పనిలేదు అంటూ విలేకరులకు తెలపడం మరో విశేషం. మానవ హక్కు సభ్యులు ఎంత ఉన్న అధికారు లను కూడా వివరాలు అడగగా వార్తలు బయటకి చెప్పలేము అంటూ మాటలు దాటవేశారు. ఇంత గుట్టు చప్పుడు కాకుండా జరిగిన విచారణ ఏమి అయి ఉంటుంది అందరికీ ప్రశ్నార్ధకంగా మిగిలిపోయింది..

# విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత స్దానాలకు పోతారు

## కలెక్టర్ హనుమంతు కె.జెండగే



భువనగిరికలెక్టరేట్ మేజర్న్యూస్ఃనేటి విద్యార్దులు తాము చదువుతున్న చదువుతను ఒక లక్ష్యంతో చదివితే జీవితంలో ఉన్న స్దానంలో ఉంటారని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు.ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని వైయస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలలు,ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్దిని విద్యార్దులకు వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్బంగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా హజరైన జిల్లా కలెక్టర్ హనుమంతు మాటలాడుతు విద్యార్దులు చదువుపై శ్రద్ద చూపాలని,తల్లిదండ్రులు ఇష్టపడి చదివిస్తున్నారని,వారి ఆశయాలను నేరవేర్చాలని తెల్పారు.అందుకు ప్రపంచ వ్యాప్తంగా చూస్తే గొప్పవాళ్ళు వారందరు ఎంతో కష్ట పడిన వారేనని తెల్పారు.అనంతరం ఇంపాక్ట్ వ్యవస్దాపకులు,ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వర్ రావు మాటలాడుతు బాల్య దశ నుంచే విద్యార్దులు జ్ఞాపక శక్తిని పెంపోందించుకోవాలని,చదివిన చదువులను గుర్తుంచుకోవాలని,మంచి స్నేహితుడిగా అలబరచుకోవాలని,చెడును దూరం పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమములో స్దానిక సంస్దల ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి,ఇంటరఃమీడియట్ జిల్లా అదికారి రమణ,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య,మున్సిపాల్ కమీషనర్ నాగిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా నూతన బిజెపి భాధ్యతలు స్వీకరించిన పాశం భాస్కర్



భువనగిరి, మేజర్న్యూస్ ః భువనగిరి పట్టణం బైపాస్ రోడ్డులోని చిట్యాల రోడ్డులో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నూతన కార్యాలయం ను బుదవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పార్టీ ప్రదాన కార్యదర్శి డాక్టర్.కాసం వెంకటేశ్వర్లు కార్యలయంను ప్రారంబించారు. అనంతరం ఇటివల జిల్లా బిజెపి నూతన రథసారథిగా పాశం భాస్కర్ను అధిష్టానం ప్రకటించినందన, కార్యాలయంలో పదవి భాధ్యతలను స్వీకరించారు. పాశం భాస్కర్ మాటలాడుతు తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెల్పి,తాను నిత్యం కార్యక్తలతో ఉంటు జిల్లాలో బిజెపి పార్టీ కృషికి కృషి చేస్తానని తెల్పారు.రాబోయో పార్లమెంట్ ఎన్నికలలో తన జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలలో కేంద్రంలోని నరేంద్ర మోడీ చేస్తున్న, అందిస్తున్న సంక్షేమ, అబివృద్ధి పథకాలను వివరిస్తానని తెల్పారు.పార్లమెంట్ అభ్యర్ది గెలుపు తాను కృషి చేస్తానని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాద్యక్షులు మనోహర్రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ పాపారావు, మాజీ ఎంపి భూర నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు, పోతంశెట్టి రవింధర్,దాసరి మల్లేష్, బందారపు లింగస్వామి, పడమటి జగన్మోహన్రెడ్డి, చంద్రశేఖర్, సాంబయ్య, మొగులయ్య, పడాల శ్రీనివాస్, మాయ దశరథ, చిక్క కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, బలరాం, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఉమా శంకర్ రావు, భాస్కర్ పాల్గోన్నారు.



# నల్లగొండ సబ్ డివిజన్ నూతన డి.యస్.పిగా బాధ్యతలు స్వీకరించిన కె.శివరాం రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్లగొండ సబ్ డివిజన్లో పనిచేస్తున్న యం.శ్రీదర్ రెడ్డిని సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్కి బదిలీ చేయగా ఆయన స్థానంలో యాదాద్రి, రాచకొండ ఏ.సి.పిగా పనిచేస్తున్న కె.శివరాం రెడ్డిని నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పీగా కేటాయించగా నేడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహ స్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషము లకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 18,09,710.

## కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ఆర్టిసి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జానీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వినాయక స్టీలు దుకాణం నందు ఏర్పాటు చేసిన కార్గో పార్సిల్, కొరియర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాల నుండి సుదూర ప్రాంతాలకు మీ వస్తువులను పార్సిల్‌లను త్వరగా చేర్చేందుకు మండల కేంద్రంలో సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అతి తక్కువ ధరలో మీ విలువైన వస్తువులను సుదూర ప్రాంతాలకు పంపించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయమై కాంటాక్ట్ పర్సన్ ఎర్రోజు నాగేంద్ర చారి (9701252097)నీ సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, లింగయ్య,శ్రీను,లోకేష్, పరమేష్, లింగాచారి, భరత్ తదితరులు ఉన్నారు.

## భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య 103వ జయంతి



హాలియా, మేజర్‌న్యూస్ : భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, దేశం గర్వించదగ్గ  నాయకుడు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని రెండు సార్లు చేపట్టిన మాల ముద్దు బిడ్డ మహనీయులు దామోదరం సంజీవయ్య 103వ, జయంతి సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నీతికి నిజాయితీకి మారుపేరు ఇప్పటికీ ఎప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నికి నీతి నిజాయితీపరుడు. ఒకే ఒక ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు మరెన్నో అద్భుతాలు చేశారు. బహుజనుల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయడంలో ఎంతో కృషి చేశాడు. దామోదరం సంజీవయ్య లాంటి ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరూ లేరు పుట్టలేరు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాములు ఉద్యోగుల సంఘం నాయకులు రాజా స్థానిక పాత్రికేయులు కే.ఎమ్.రావు, శ్యామ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ పాపం బిఆర్ఎస్ పార్టీదే

### – కాసం వెంకటేష్

చిట్యాల, మేజర్‌న్యూస్ : మేడిగడ్డ ప్రాజెక్టు డ్యామేజీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి వల్లే జరిగిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం అన్నారు. బిజెపి విజయ్ సంకల్పయాత్ర సన్నాఫ్ సమావేశంలో భాగంగా చిట్యాల పట్టణంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ అధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవినీతితో అభివృద్ధిలో వెనుకబడిందని ప్రభుత్వాలు మారితే పరిస్థితులు మారుతాయని ప్రజలు ఓటు వేస్తే పోయి మీద నుండి పెనం మీద పడ్డట్టు అయిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రోకర్ల పార్టీ అని ఎద్దేవా చేశారు. ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మేడిగడ్డపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అడిగి ముఖ్యమంత్రి అయ్యాక సిట్టింగ్ జడ్జితో విచారణ అంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 60 పథకాలు 420 హామీలను ఇచ్చిందని కానీ నేటికీ ఒక్క హామీ మాత్రమే నెరవేర్చిందని విమర్శించారు. శ్వేత పత్రాలు తీయడం కాదని అందులోని విషయాలపై విచారణ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బిజెపితోనే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బిజెపి హయాంలోనే దేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా ఎదుగుతుందని బిజెపి పాలన తోనే దేశ అభివృద్ధి పిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో విజయ్ సంకల్పయాత్ర ఫిబ్రవరి 20నుండి ప్రారంభించి ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని అన్నారు. అసెంబ్లీ ప్రబారి డా. రవి నాయక్, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలీ ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, పొట్లపల్లి నరసింహ, కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్ గోశిక వెంకన్న, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### – ఒకరోజు ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థిని విద్యార్థులు




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో బుదవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబాసం చేశారు. ప్రజా ప్రతినిధులుగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు బాధ్యతలను నిర్వహించారు. విద్యార్థులు తమకు తాముగా ఉపాధ్యాయలుగా, ఉపాధ్యాయ వృత్తిని ఎంతో గౌరవంతో తమ తమ తరగతి గదుల్లో బోధించడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని హర్షించారు. ఒక రోజు ప్రదానోపాధ్యాయులుగా కె.సాయితేజ, ఎంఈఓగా కె.యశశ్రీ, డీఈఓగా రెచల్ వినీల, ఆర్జేడీగా పి.మేఘన, కలెక్టర్‌గా చోత్రా కొఠారి, జడ్పిటిసిగా ఇ.పావని,ఎమ్మెల్యేగా కె.శ్రీవర్ష,విద్యా మంత్రిగా జె.మాధురి, అధికారులుగా ప్రజా ప్రతినిధులగా మమ్మల్ని మేము భవిష్యత్ లో మననం చేసుకునే విధంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఒక్క రోజు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భిక్షంగౌడ్, పరస్పాండెంట్ అనురాధలు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోల బాధ్యతల స్వీకరణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చిట్యాల నార్కట్పల్లి ఎమ్మార్వోలు బదిలీపై వెళ్లడం జరిగింది. చిట్యాల నూతన ఎమ్మార్వో గా జి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్ గిరి జిల్లా నుండి చిట్యాలకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎమ్మార్వో దశరథ చండూరు మండలానికి బదిలీ అయ్యారు.

***నార్కట్‌పల్లి :*** నార్కట్‌పల్లి నూతన ఎమ్మార్వోగా ఎల్.వెంకటేశ్వరరావు బాధ్యతలు



స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో పద్మ కనగల్ మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది.

# సిలిండర్‌లని సీజ్ చేసిన అధికారులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో పలు హోటల్స్ టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్స్ బదులు డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారని ఫిర్యాదులు అందడంతో నల్లగొండ డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నార్కట్ పల్లి డిటిసిఎస్ జ్యోతి, సిఎస్ ఆర్ఐ లింగస్వామిలు తనిఖీలు చేసి కమర్షియల్ సిలిండర్ బదులు డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న వారిపై కేసులు నమోదు చేసి 26 సిలిండర్లను సీజ్ చేయడం జరిగింది. హోటల్స్ టిఫిన్ సెంటర్స్, లలో కమర్షియల్ సిలిండర్ వాడాలని డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన ఎంపీడీఓగా శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ



బీబీనగర్,మేజర్,న్యూస్‌: బీబీనగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వై.శ్రీనివాస్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేస్తున్న ఉప్పల శ్రీవాణి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టుకు బదిలీ కాగా శ్రీనివాస్ రెడ్డి నల్లగొండ జిల్లా నుండి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని ప్రజాప్రతినిధులు,ప్రజాసంఘాల నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు.

# రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్

## – కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల"ఆరు గ్యారంటి పథకాల"లో హామీలో భాగంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌కు ఉచిత విద్యుత్ ఇస్తుందని భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 8వ వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెల్పారు.ఈ సందర్భంగా కిరాయి ఇంటిలో ఉన్న తెల్ల రేషన్ కార్డు కల్గిన వారికి కూడ ఈ పథకం వర్తిస్తుందని తెల్పారు. తన వార్డులో 90శాతం ప్రజలకు ఉచిత విద్యుత్ అందనున్నట్టు తెల్పారు.ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వంనకు వార్డు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెల్పారు."ఆరు గ్యారంటి"పథకాలు అమలు అయ్యే విధంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ప్రజల పక్షాన ఉండి పోరాడుతానని తెల్పారు.

# భువనగిరి ఎంపిడివోగా సిఎచ్.శ్రీనివాస్



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎంపిడివోల బదిలలో భాగంగా భువనగిరి ఎంపిడివోగా సిఎచ్.శ్రీనివాస్ బుదవారం భాధ్యతలను చేపట్టడం జరిగినది.ఈ సందర్భంగా భువనగిరి ఎంపిపి నరాల నిర్మాణ వెంకటస్వామి శాలువాతో, పుష్పగుచ్ఛం ఇచ్చి సాధరణంగా అహ్వానించారు.

# 438 మందికి ఉద్యోగాలు జిల్లాకే రావడం గర్వకారణం

## – డిప్యూటి పోలీస్ కమీషనర్ రాజేశ్ చంద్ర




భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్‌ఃబుదవారం సాయంకాలం హైద్రాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా జిల్లాకు చెందిన 438 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందుకోవడానికి పోతున్న అభ్యర్థులకు భువనగిరి జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో బస్సులకు జెండా ఊపిన డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర మరియు ఆదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి.ఈ సందర్భంగా వారు మాటలాడుతు కేవలం మన జిల్లాకే 438 ఉద్యోగాలు రావడం చాలా ఆనందంగా ఉన్నదని తెల్పారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ నాగిరెడ్డి,పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

## పెదరికాన్ని లెక్కచేయకుండ

# సౌజన్య, భువన యువతకు ఆదర్శం





భువనగిరి మేజర్‌న్యూస్ ః తమ అమ్మ మీషన్ కూట్టి ఇద్దరు బిడ్డలను చదివించి నేడు వారు ఉన్నత స్దీతిలో చేరడం,వారి తల్లికి నేడు పట్టరాని ఆనందం పట్టరానిది. వివరాలలోకి పోతే కడు పెదరికాన్ని కూడ జయించి ఇద్దరు అక్కా,చెల్లి తల్లి ప్రోత్సహంతో బాగా చదివి నేడు వారు గురుకుల స్కూల్‌లో లైబ్రేరియన్‌గా ఉద్యోగాలు సంపాదించినారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో ఇద్దరి పేర్లు రావడంతో వారికి పట్టరాని ఆనందం మరొకటిలేదు.ఈ ఇద్దరు అక్కా చెల్లేలు బీటెక్, బీఈడి, బీఎల్ఐసి, ఏంఎల్ఐసి, బీపీఈడీ, ఎంఏ సోషియాలజీ వంటి మాస్టర్ డీగ్రీలను చదివి, నేడు గురుకుల పరీక్షలలో ఉద్యోగాలు సాధించారు.వీరి ఎంపికతో వీరి బందువులలో ఆనందం పట్టరానిదిగా అయినది.ఈ సందర్బంగా వీరు మీడియాతో మాటలాడుతు మా అమ్మ చిన్నప్పటి నుండి మీషన్ కుట్టి, కూలీ పనులకు పోయి తమను బాగా చదివించిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. అమ్మ రుణం జీవితం అంత రుణపడి ఉంటామని తెల్పారు.తాము మద్య తరగతిలో పుట్టినప్పటికి చదువుల విషయంలో తాము ముందుకు సాగినామని, తాము పెండ్లీలు చేసుకున్న తమ భర్తల సహయంతో మరింత చదివినామని తెల్పారు. ఈ సందర్బంగా యువత కూడ చదువు కుంటే ఎంతటి కఠతరమైన లక్ష్యంను కూడ అందుకోవచ్చునని తెల్పారు.విద్యార్థులు విద్యార్థి దశ నుండే బాగా చదువుకోవాలని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని కోరారు.

# అంతర్జాతీయ విద్యను అందించడమే "కృష్ణవేణి టాలెంట్ స్కూల్"లక్ష్యం

## – రఘు అఖిల



భువనగిరి, మేజర్‌న్యూస్ ః రాబోయో విద్యా సంవత్సరం నుండి తమ "కృష్ణవేణి టాలెంట్ స్కూల్"లో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే తమ ముందున్న కర్తవ్యం అని పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల అన్నారు. బుదవారం భువనగిరి పట్టణంలోని "కృష్ణవేణి టాలెంట్ స్కూల్"లో సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. బుదవారం వసంత పంచమీ సందర్భంగా ఈ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిం చామని తెల్పారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను అప్రమత్తంగా ఉంచాలి

## ఎస్సై రమేష్

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలోని వివిధ జిల్లాలో వరుసగా జరగుతున్న కిడ్నాప్ ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయని అందు కోసం చిన్న పిల్లల తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్సై రమేష్ మండల ప్రజలను కోరారు.బుధవారం సూర్య దినపత్రికతో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి కిడ్నాపర్లు చాల మంది వచ్చినట్లు సమాచారం ఉందని,పిల్లలను కిడ్నాపర్ల బారిన పడకుండా తల్లిదండ్రులు,అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు.పిల్లలకు తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు గుర్తు తెలియని వారితో మాట్లాడవద్దని వారు ఇచ్చే తిను బండారాలును తినకూడదని సూచించాలని అన్నారు.ఇంటి ఆవరణలో ఆడుకునే పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు.అదేవిధంగా పాఠశాల యాజమాన్యం పిల్లలను ఇతర వ్యక్తులకు ఇచ్చి పంపకూడదని సూచించారు.గ్రామంలో ఎవరైన అపరిచితులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు.ఇంటి చుట్టుప్రక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పిల్లలను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా భాధ్యతలు చేపట్టిన ఎన్.శోభారాణి

భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా, జిల్లా ప్రజాపరిషత్ నూతన ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎన్.శోభారాణి బుదవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగేనే మర్యాద పూర్వకంగా కలెక్టర్ చాంబర్‌లో కలసినారు.ఆనంతరం స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కూడ కలిసినారు.



సూర్య

15-02-2024 గురువారం

### హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి

## రూ.2 లక్షల ఆర్థిక సహాయం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తు మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అన్నేపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జాన తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డెప్యుటేషన్లను రద్దు చేయాలి

### టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని కొన్ని మండలాలల్లో మండల విద్యాధికారులు ఉపాధ్యాయులకు ఇష్టారీతిన డెప్యుటేషన్లు కేటాయిస్తున్నారు. విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులుండడం లేదు ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులుండడం లేదు. అడవిదేవులపల్లి మండలంలో ఎంపిపిఎస్ అడవిదేవులపల్లి నుండి ఎ.శ్రీనుని ఎంపిపిఎస్ కొత్తనందికొండ పాఠశాలకు ఎంపిపిఎస్ కొత్తనంది కొండ పాఠశాల నుండి సిహెచ్.కవిత అనే ఉపాధ్యాయురాలిని అడవిదేవులపల్లి పాఠశాలకు పరస్పర బదిలీ చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ విధంగా చేసిన అక్రమ డెప్యుటేషన్లను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లాశాఖ, డి.ఈ.వో నల్లగొండకి మెమోరండంను సమర్పించడం జరిగింది. ఇదే మండలంలో ఎంపియుపిఎస్ ముదిమాణిక్యం పాఠశాలలో పని చేస్తున్న సి.హెచ్.నాగమణి, ఎల్‌పిటిని ఎంపిపిఎస్ అడవిదేవులపల్లి పాఠశాలకు కలెక్టర్ డెప్యుటేషన్ ఉత్తర్వులు ఉన్నా రిలీవ్ చేయడం లేదు.ఏ ఆర్డర్ లేనివారికేమో నచ్చినపాఠశాలలను కేటాయించడం పలు వివాదాలకు దారితీస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, అడావత్ చినవెంకన్న, కుటుంబసంక్షేమనిధి జిల్లా కన్వీనర్ గేర నర్సింహా అడవిదేవులపల్లి మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పులి సత్యనారాయణ, చల్లపల్లి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్

## కూరేళ్ల విఠలాచార్యకు సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పద్మ శ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ కూరేళ్ల విఠలా చార్యను వారి స్వగృహంలో కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య కృషిని గుర్తించి పద్మశ్రీ అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఘనంగా సన్మానించడం. ఈ ప్రాంతానికే గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన విఠలాచార్య జీవితం ఈ ప్రాంతానికి ఆదర్శంమని, రాపోలు నర్సింహా, తాళ్ళపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టి.యన్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జాఫజల్ బేగ్, టి.డి.పి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, నాయకులు సిరిగిరెడ్డి నరసింహా రెడ్డి, బి.వెంకటేశం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా జంబవ మహాసేన



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్మెల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం మృతి చెందిన, నోముల లింగమ్మ (85) కుటుంబానికి అండగా నిలబడి 13200 ఆర్థిక సహాయాన్ని జాంబవ మహాసేన కమిటీ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాంబవ మహాసేన కమిటీ సభ్యులు నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, నోముల శంకరయ్య, సుదర్శన్, నోముల వంశీ, చిప్పలపల్లి రవి, నోముల లింగయ్య, నోముల నరసింహా, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల ప్రతాప, నోముల శంకరయ్య, నోముల కృష్ణ, నోముల రాములు, నోముల పెద్ద రాములు, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల16 దేశ వ్యాప్తంగా సమ్మె



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీఓకు సమ్మె నోటీస్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గోరిగే సోములు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరెకంటి రాము, నాయకులు బొడ్డు రమేష్, భింపాక ప్రవీణ్, మహేష్, నకరికంటి కృష్ణ, గొర్ల నాగరాజు పాల్గొన్నారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన భూక్యా యాకూబ్ నాయక్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల ప్రజా పరిషత్ రామన్నపేట మండల పరిషత్ అధికారిగా భూక్యా యాకూబ్ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కునూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని భోగారం గ్రామానికి చెందిన భోగ సహదేవ్ కుమారుడు వివేక్, వేదల వివాహం ఎల్లగిరి క్రాస్ రోడ్ కొయ్యలగూడెంలో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భోగ నాగార్జున, గోశీక వెంకటేశ్వర్లు, భోగ గణేష్, కూనూరు నరేష్, భోగ సత్యనారాయణ, భోగ ఉపేంద్ర, పొట్లపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లిలో రైతుల పై లాఠీ చార్జిని ఖండించండి

### ఈ నెల 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయండి




నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతన్న సమస్యలను పరిష్కరించాలని మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నిన్న ఢిల్లీలో ర్యాలీ చేస్తున్న రైతులపై బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ ధమన కాండను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ, రైతాంగ, కార్మిక సంఘాల డిమాండ్లను నెరవేర్చాలని ఈ నెల 16న జాతీయ గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వారన్నారు. రైతులకు మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతు పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించే పరిస్థితుల్లో లేరని కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని పని గంటల విధానం పెంపొందిస్తుందని వారన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదం మీద దృష్టి పెట్టకుండా ప్రజల సమస్య, విద్యార్థుల సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సందీప్, సిద్ధార్థ, వరుణ్ కుమార్, అనిల్, శివ, ప్రవీణ్ పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాల్ కమీషనర్‌గా పి.రామాంజుల రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : బుదవారం భువనగిరి మున్సిపాల్ కమీషనర్‌గా పి.రామాంజుల రెడ్డి నూతనంగా పదవి భాధ్యతలను స్వీకరించారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ జ్ఞాన సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా యాదాద్రి పాతగుట్ట రోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరంలో వసంత పంచమ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. శ్రీ సరస్వతి విగ్రహం విగ్రహ దాత బాల త్రిపుర సుందరి హైదరాబాద్ వాస్తవ్యులు ఈ భక్తురాలి ఇంటి నుండి తీసుకువచ్చి యాదగిరి గుట్ట పట్టణంలోని పాత గుట్ట వెళ్లే శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో విగ్రహ ప్రతిష్ట, పూర్వం ఒక అద్భుతమైన సంఘటన జరిగిదని బాల త్రిపుర సుందరి చెప్పారు. దసరా దేవి నవరాత్రుల రోజుల్లో సరస్వతి అవతారం రోజున పూజ చేసి కొబ్బరి నీళ్లు చల్లినప్పుడు రెండు నేత్రాలలోకి ఆకర్షించుకొని కనుపాపలుగా ఏర్పడ్డాయి. అప్పటివరకు ధ్యానముద్రలో ఉన్న అమ్మ కనులు తెరిచారు. కలియుగంలో ఇది సాధ్యమేనా అని గురువుగారిని అడిగినప్పుడు విగ్రహానికి శక్తి ఏర్పడిందని, అమ్మవారి విగ్రహాన్ని ఇంటిలో ఉంచకుండా గుడిలో ఉంచి పూజలు జరపాలని చెప్పారు. అందుకే ఇక్కడ గుడిలో ప్రతిష్టించడం జరిగినది. బుధవారం వసంత పంచమి సందర్భంగా గుడిలో అభిషేకము, కుంకుమార్చన, అక్షరాభ్యాసములు, నిర్వహించబడును. కావున భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని ప్రధాన అర్చకుడు ఆరుట్ల రాఘవాచార్యులు అన్నారు. వసంత పంచమి రోజు పూజలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

***ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్‌లో***



యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలను బుధవారం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. చిన్నారులు సరస్వతీ అమ్మవారి వేషధారణలో సందడి చేశారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాధురి, వేద పండితులు మన్ మోహన్ పూజా కైంకర్యాలు జరిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

***శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో***



యాదగిరి గుట్ట పట్టణంలోని శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సరస్వతి దేవికి పూజలు చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కరెస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసము కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ కే.శ్రీధర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా



చిన్న జీయర్ స్వామి ప్రియ శిష్యులు యోగేష్ ప్రభు తో పాటు చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ప్రధానార్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అనంతరము మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రధమంగా తల్లిదండ్రులను పాదాభివందనం తీసుకోవాలి అలాగే తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం పొందిన గురువుల పట్ల కృతజ్ఞతా భావంతో మెలగాలి అని అన్నారు ముఖ్యంగా పాఠశాలలో గురువులు బోధించే విద్యా బోధనను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యంగా ఈరోజు వసంత పంచమి అంటే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినరోజు సందర్భంగా ప్రతి తల్లిదండ్రులు సరస్వతీ దేవి కటాక్షంతో చదువులలో రాణించాలని వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తున్నటువంటి మన యొక్క సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు యాదగిరి, పండితులు రాజేష్ శర్మ, శుభం మిశ్రా,ఉపాధ్యాయులు జే మల్లేష్,మోయిన్, వరదరాజన్, శేఖర్, శ్రీనివాస్స్,జానకి రాములు,సత్యం,సత్యవతి, లావణ్య,పుష్పలత రాణి, బాలమణి, సంధ్య, అరుణ,రాధిక,వి జ్యోతి,ఆర్ జ్యోతి, శివాని, ప్రసన్న, సౌమ్య, రజిత, దివ్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

***ఆక్స్‌ఫర్డ్‌లో :*** వసంత పంచమి వేడుకలను పట్టణంలోనీ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బుధవా



రం ఘనంగా జరుపుకున్నారు. సరస్వతి మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు. ఈ సందర్భంగా నర్సరీ విద్యార్థులకు పాఠశాల పేరెంట్ గుంటోజు భవాని పలకను పంపిణీ చేశారు. పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ ఉపాధ్యాయులు నమ్ముల ఆనందకుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, యాకారి యాదయ్య, షమీమ్ ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, పి.స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, జుబేదా, ఆసియా, మౌనిక, ప్రసన్న, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల నూతన ఎంపీడీవోగా పి.సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఇందిరా మోట కొండూరుకు బదిలీ కాగా కట్టంగూర్‌లో పని చేస్తున్న సునీత బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎంపీ ఓ శశికళ, ఏపీఓ శ్రీ రాములు, సీనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో సునీత మాట్లాడుతూ మండల అభివృద్ధికి, మండలంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు.




# 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( సిఐటియు) చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలతో అచ్చా దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భార్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి, రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిందని, ప్రతి పేదవారికి 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని, మరోసారి మాయమాటలు చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై టీయర్ గ్యాస్ ,జలపిరంగుల ప్రయోగం చేసి, దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు ఆరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిట్ట నగేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సిరిపంగి యాదయ్య, మంకాల మల్లయ్య, మేడి శంకరయ్య, గోలి నరసింహ, మిరుదొడ్డి రాజమణి, పామనుగుల రాములు, పబ్బు సైదులు, గోపాల్, లింగయ్య పాల్గొన్నారు.

# వరి పంటలో అగ్గి తెగులు పై తగు జాగ్రత్తలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

## మండల వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : వరి పంటలో అగ్గి తెగులుపై తగు జాగ్రత్తలు పాటించి అధిక దిగుబడులు సాధిం చాలి అని మండల వ్యవసా య అధికారి సుదగాని శ్రీనివాస గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించినారు. ప్రస్తుతము వరి పంటలో అగ్గి తెగులు రావడం జరుగుతుందని ప్రతి రైతు గమనించాలన్నారు, రైతులం దరూ యూరియా పై పాటుగా చల్లేటప్పుడు ఎక్కువ మొత్తంలో చల్లవద్దని ఎకరాకు 25 కేజీల యూరియాలో 15 కేజీల పొటాషియం కలిపి చల్లాలని సూచించారు. వరి పొలాలలో పొటాష్ లోపం లేకుండా చూసుకోవాలి తెలిపారు. కాబట్టి రైతు సోదరులు ఖచ్చితంగా పొటాష్ ఎరువును పైపాటుగా చల్లుకోవాలి అన్నారు.దీనివలన గొలుసు గట్టిగా రావడం గింజ తాలు పోవడము జరుగదు అన్నారు, అగ్గి తెగులు, మెడ మెరుపు, మరియు పొట్ట కుళ్ళు వంటి తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడు రావడానికి దోహదపడుతుంది అన్నారు. అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా వాలిడామైసిన్ 500 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి పంచాయతి కార్యదర్శి లింగస్వామీ, రైతులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలోనే న్యాయమూర్తిగా

# మొదటిసారిగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన గిరిజన బిడ్డ

### – భూక్యా సంతోష్ నాయక్



భువనగిరి మేజర్‌న్యూస్ఃబాబా సాహెబ్ అందించిన చదువే మన ఆయుధం అని యాదాద్రిభువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఒక గిరిజన అణిముత్యం న్యాయవ్యవస్థలోనే నాయ్యమూర్తి(జడ్జి )పరీక్షలో మొట్టమొదటి సారిగా ఉత్తీర్ణత సాధించిన గిరిజన బిడ్డకు లంబాడి హక్కుల పోరాట సమితి తరుపున శూభాకాంక్షలు తెల్పినారు. రాబోయో రోజులలో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు.

# చర్చ్, దళితులపై దాడికి ఖండన

### బాధితులను ఆదుకోవాలి

### నిందితులపై చర్యలు తీసుకోవాలి

### బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ వి.ఏసయ్య




కోదాడ, మేజర్ న్యూస్ : చేవెళ్ళ నియోజకవర్గంలోని శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చ్‌పై దాడి చేయడంతో పాటు చర్చ్‌లో ఉన్న దళితులపై దాడి చేయడాన్ని నయానగర్ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ వి ఏసయ్య తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాస్టర్ల నాయకులు అబ్రహం, రమేష్, ప్రభుదాస్, పౌల్ చారి, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

### జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్

### ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : జర్నలిస్టులకు అండగా ఉంటామని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు అన్నారు. నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సభ్యత్వం ఉన్న జర్నలిస్టులు మరణిస్తే కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేస్తానన్నారు. తల్లిదండ్రులు మరణిస్తే రూ.15 వేలు, భార్యా పిల్లలు అనారోగ్యానికి గురైతే రూ.10 వేలు అందిస్తామన్నారు. జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు రాంబాబు, తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్, పిడమర్తి గాంధీ, పూర్ణచంద్రరావు, గంధం వెంకటనారాయణ, చీమ చంద్రశేఖర్, సురేష్, శ్రీహరి, వాసు, సునీల్ పాల్గొన్నారు.

# రెడ్లకుంటలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రెడ్లకుంటలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. జడ్పీటీసీ కృష్ణ కుమారి శేషు, కనగాల నాగేశ్వరరావు, కార్యదర్శి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు రోశయ్య, ప్రసాద్, శివ, సత్యనారాయణ, గురుస్వామి, కరీముల్లా పాల్గొన్నారు.

# గురుకుల టీచర్‌గా నాగలక్ష్మి



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గురుకుల పీజీ ఇంగ్లీష్ టీచర్‌గా నాగలక్ష్మి ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన నాగలక్ష్మి గురుకుల టీచర్‌గా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### కోదాడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆద్వర్యంలో

# నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు ఘనంగా అభినందనలు

### బదిలీపై వెళ్ళుతున్న కమీషనర్‌కు వీడ్కోలు




కోదాడ,మేజర్‌న్యూస్:కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎస్,కే బాజాన్ ఆధ్వర్యం లో కోదాడ మునిసిపాలిటీ కి ఛైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన సామినేని ప్రమీల రమేష్, వైస్ ఛైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన కందుల కోటేశ్వరావు ను శాలువాలు,పూలమాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీ వెళ్ళుతున్న కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ ను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమం లో కౌన్సిలర్ లు మధార్ సాహేబ్,షాబోద్దీన్, కోదాడ నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ మైనార్టీ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు ఇజాజ్,కాంగ్రేస్ పార్టీ మైనార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అలీభాయ్,ఖాసీం భాయ్,నజీర్,ఖాధర్,దాదావలీ,ఖలీల్,ముస్తఫా,బాబా,జహీర్, అమ్ముద్,ఆసూ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ డీఎస్పీగా మామిళ్ల శ్రీధర్‌రెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ డీఎస్పీగా మామిళ్ల శ్రీధర్‌రెడ్డి భాధ్యతలుచేపట్టారు. త్రిశక్తి శాంభవి పీఠాధిపతి విష్ణుబొట్ల హరిశర్మ వేదమంత్రాల సమక్షంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కోదాడ మునిసిపల్ కమిషనర్‌గా అంబటి రమాదేవి ప్రత్యేక పూజలు చేసి భాధ్యతలు స్వీకరించారు. సీఐ రాము, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ నూతన కమీషనర్ రమాదేవికి ఘనస్వాగతం

### బదిలి పై వెళ్ళుతున్న కమీషనర్‌కు ఘనంగా వీడ్కోలు

### ఘనంగా సన్మానించిన మునిసిపల్ కాంట్రాక్టర్‌లు, సిబ్బంది



కోదాడ,మేజర్‌న్యూస్:కోదాడ నూతన కమీషనర్ రమాదేవికి ఘనస్వాగతం పలుకూతూ బదిలి పై వెళ్ళుతున్న కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ కు మునిసిపల్ ఛైర్మన్ ప్రమీల,వైస్ ఛైర్మన్ కందుల కోటేశ్వరావు, మునిసిపల్ కౌన్సిలర్ కాంట్రాక్టర్‌లు,సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో ఛైర్మన్ సామినేని ప్రమీల వైస్ ఛైర్మన్ కందుల కోటేశ్వరావు, కౌన్సిలర్‌లు పెండెం వెంకటేశ్వర్లు,గంధం యాదగిరి, బత్తినేని హనుమంతరావు,కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్,సుశీల రాజు,రమా నిరంజన్ రెడ్డి, మధార్ సాహేబ్,షాబోద్దీన్, గుండెల సూరి, కాంట్రాక్టర్ ల ఆధ్వర్యం లో ...బదిలీ పై వెళ్ళుతున్న కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ కు ఘనంగా వీడ్కోలు, నూతనంగా వచ్చి కమీషనర్ రమాదేవికి కోదాడ మునిసిపల్ కాంట్రాక్టర్ లు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమం లో కాంట్రాక్టర్ లు పాయిలీ కోటేశ్వరావు,ఆంజనేయులు,శ్రీను,అనీల్, పాషా,సతీష్,నందకిషోర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో

# వైస్ ఛైర్మన్ కందుల కోటేశ్వరావుకు ఘన సన్మానం

కోదాడ,మేజర్‌న్యూస్:కోదాడ కాంగ్రేస్ పార్టీ వికలాంగులవిభాగం నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యం లో నూతనంగా కోదాడ మునిసిపల్ వైస్ ఛైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన కందుల కోటేశ్వరావు ను ఘనంగా సన్మానించారు. వికలాంగులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం వికలాంగులుకాంతారావు, బసవయ్య, యూసఫ్, సాలార్జంగ్ పేట ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడికిలోను కాకుండా విద్యార్థులు శ్రద్ధగా చదవాలి

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్
- కేజీబీవీలో ఘనంగా వీడ్కోలు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దేవి కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా శ్రద్ధగా చదవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విషయాల ఉపాధ్యాయులు ఆయా విషయాల్లో పరీక్షకు సిద్దపడే విధానాలను, మార్కులు ఎక్కువగా సాధించే పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులకు వసతులు, సౌకర్యాలను కల్పించెందుకు మా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు ప్రతికూల పరిస్థితులను లెక్క చేయకుండా రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం బాలికలు ఆటపాటలు, ఉపన్యాసాలు, హస్య నాటికలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్

# కుర్ర శివ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః పీర్జాదిగూడ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కె ఎస్కె యువసేన, అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాలలో శివకుమార్ గౌడ్ పాల్గొని అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. డిప్యూటీ మేయర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తో పాటుగా కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశంరాజు యాదవ్, వివిధ పార్టీల నేతలు పాల్గొని శివకుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. 17వ డివిజన్ పరిధిలోని వెంకటసాయి నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో అభిమానులు ఊరేగింపు ర్యాలీలు చేపట్టి ఉచిత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయగా అమ్మఒడి అనాథ ఆశ్రమంలో అన్నదానం,ఉచితంగా పండ్ల పంపిణీ. కార్యక్రమాలను చేపట్టారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

# ఘనంగా వసంత పంచమి

## నవీన ఆదర్శ పాఠశాలలో చిన్నారులతో అక్షరభ్యాసం



సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): వసంత పంచమిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో బుధవారం చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు. పాఠశాలలో సరస్వతి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల చిట్టి చేతులతో పలకలపై అక్షరాలు దిద్దించారు. అనంతరం పాఠశాల నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ లక్ష్మీ, ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిన్నారులతో అక్షరభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ఘనంగా జరిగిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరీ 14)ః తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సంపత్ కుమార్ కుమారుడైనసుశాంత్ కుమార్.. లహర్య ల నిశ్చితార్థ వేడుకలు బుదవారం నాడు హైదరాబాద్ నగరం లోని ఓ హల్ లో ఘనంగా జరిగాయి .తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితొ పాటు పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపిపి పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః మండలంలోని సూరాయపల్లి గ్రామంలో సలింపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రొయ్యలి బాల్ రాజ్ నూతన గృహ ప్రవేశంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ బీఆర్ ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు మాజీ సర్పంచ్ కాశప్ప రాకేశ్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎంపిడిఓగా మహేష్ బాబు



దోమ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండల నూతన ఎంపిడిఓగా మహేష్ బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకుముందు చౌదరి గూడెం మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై దోమ మండలానికి వచ్చారు.ఇక్కడ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న సిటి.జయరాం నల్గొండ జిల్లా కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానని, మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఉఫాది హామీ సిబ్బంది, మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ ఎంపీడీవోకు సన్మానం చేసిన ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



ఎంపిడిఓకు సన్మానం చేస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దౌల్తాబాద్ మండల నూతన ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన జి విజయలక్ష్మి నీ దౌల్తాబాద్ మండల ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధిలో ఎంపీడీవో పాత్ర చాలా కీలకమని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్ ఏ ఈ శివకుమార్ మరియు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ పథకంపై నేడు అవగాహన సదస్సు

★జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః పిఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ముఖ్యోద్దేశం సంప్రదాయ అసంఘటిత రంగాలలో స్వహస్తాలతో తయారు చేసిన పరికరాలు, ఉత్పత్తులు చేయు వారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు, నైపుణ్యం, వృత్తి కళాకారులు, హస్త, కళాకారులను మరింత అభివృద్ధి చేయడం కోసం అవగాహనపెంపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొననున్న ఈ సదస్సులో కుమ్మరులు, విశ్వ బ్రాహ్మణులు, స్వర్ణకారులు, శిల్పులు, కమ్మరులు మొదలైన వృత్తులలో సంప్రదాయ చేతివృత్తుల వారు, హస్త కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

# కుల్కచర్ల మండల నూతన ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్ బాధ్యతలు స్వీకరణ



రామకృష్ణ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః కుల్కచర్ల మండల నూతన ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నాగవేణి యాదాద్రి భువనగిరికి బదిలీ కాగా రంగారెడ్డి జిల్లా కర్తాల్ నుండి రామకృష్ణ నాయక్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సూర్య



# గిరిజన ప్రజా సమైక్య నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్దార్ నాయక్



హాలియా, మేజర్‌న్యూస్ : బంజారాల ఆరాధ దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండాలో సవాల్ యొక్క బోగు బండార కార్యక్రమం జరపాలని కోరారు ఈ సందర్భంగా బంజారా వాళ్ళని గుర్తించి. సెలవు దినముగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రజా పాలన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మాజీ సీఎల్పీ నేత కుందురు జానారెడ్డికి నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరుజైవీర్‌కి నల్గొండ జిల్లాలో బంజారాలందరూ తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిటిసి జటావత్ తులిస నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ నరేష్ నాయక్, రామావత్ హేమ్లనాయక్, కృష్ణ బాలు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి రోజున యాదాద్రి ఆలయంలో చేనేత (ధారం) నూలుకు ప్రత్యేక పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సన్నిధిలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం వారి ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాల నుంచి యాదగిరిగుట్ట ఆలయ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆనవాయితీగా మొదటగా వసంత పంచమి సందర్భంగా చేనేత నూలు (దారం) పూజలు నిర్వహించారు పద్మశాలి మహా జన సంఘం సభ్యులు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ నేటి నుంచి సుమారు 20 రోజులపాటు చేనేత కళాకారులు నియమ నిష్ఠలతో, రెండు పట్టు చీరలు రెండు పట్టు ధోవతీయలను పంచా, శాలువా, స్వామి అమ్మవార్లకు తయారుచేసి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజున ఆలయ అధికారులకు అందజేయడం జరుగుతుందని,పద్మశాలి మహాజన సంఘం సభ్యులు తెలియజేశారు.

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండి మున్వీర్ అలీ



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండి మున్వేర్ అలీ గత కమిషనర్ కందిమల్ల వీరారెడ్డి భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ అయినారు. కమిషనర్ ఎండి మున్విర్ అలీ మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా న్యాయంగా పరిష్కరిస్తానని అన్నారు.

# 16న సమ్మెను జయప్రదం చేయండి

### – సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును కేంద్రం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని, కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తుందని ఆ చట్టాలను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మరొక పక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు రాయితీ కల్పిస్తూ కార్మికులకు మాత్రం వారు సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ వారిని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్కే భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సయ్యద్ ఆలీ, భాష, మీరాభి, హనుమంతు, జాన్వి, జాన్, నాగమ్మ, లాలు, సైదులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం

### – గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి



పెన్‌పహాడ్, మేజర్ న్యూస్ : మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయ ప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపక దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో బుధవారం వ్యవసాయ కూలీలకు సమ్మె కరపత్రాల పంపిణీ చేసి ఆయన వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి 200కోట్లు కేటాయించాలని 200 రోజులు పని దినాలు కల్పించు రోజుకి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పోరేట్ ల సంపద లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందన్నారు. పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బిజెపి ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు లక్కపాక ముత్తయ్య, డాక్టర్ వెంకన్న, నందిపాటి జానయ్య, బొజ్జయ్య, లక్కపాక వెంకన్న, భోగరాజు సోమయ్య, సీతారాములు, సైదులు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ నూతన ఎంపీడీవోగా వెంకటేశ్వర్ రావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ ఎంపీడీవోగా జే.వెంకటేశ్వర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. నల్గొండ జిల్లా మర్రిగుడ మండల ఎంపీడీ వోగా నిర్వహిస్తున్న వెంకటేశ్వర్ రావు మండలానికి బదిలీపై ఎంపీడీవోగా రాగా ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న తుంగతుర్తి వెంకటాచారి వన పర్తి జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావుకు అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు స్వాగతం పలికారు.

# డీఎల్ పీవోకు మొక్కను అందజేస్తున్న ఎంపీపీ చీర శ్రీశైలం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నూతన ఎంపీడీవోగా కె.నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల నుండి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. యాదాద్రి జిల్లా నూతన డీఎల్ పీవో శ్రీ స్వామివారి దర్శించుకున్న అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మండలం చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందిని పరిచయం చేశారు.

# చిన్నపిల్లలకు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : చిన్నపిల్లలకు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి వారిని రేచీకటి బారి నుండి కాపాడాలని ఏఎన్‌ఎం జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి వ్యాధి నిరోధక టీకాలను వేసిన అనంతరం మాట్లాడుతూ ఈ ద్రావణాన్ని 9 నెలల నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలకు త్రాగించవచ్చని 9 నెలల నుండి 12 నెలల వరకు 1 ఎంఎల్, 1 సంవత్సరము నుండి 5 సంవత్సరాల వరకు 2 ఎంఎల్ ద్రావణాన్ని త్రాగించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తారమ్మ, మొగుళ్ల రాజేశ్వరి, దేవి రెడ్డి రేణుక, సంతోష, నాగలక్ష్మి రహిమ తదితరులు పాల్గొన్నారు.